



సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
గుంటూరు
పల్నాడు
బుధవారం 04 ఫిబ్రవరి 2026 - పేజీలు 10


# రైతుల చూపు.. పామాయిల్ వైపు


పల్నాడు రైతులకు రెండేళ్లగా వరుస నష్టాలు ఎదురవుతున్నాయి. సాధారణంగా అధికంగా పండించే మిర్చి సాగు చేసిన అప్పులు పాలవుతున్నారు. ప్రతి పంటకు చీ డ పీడ దెబ్బకు గిట్టిపాడు కావడం లేదు. పొగాకు కొనేవారు కూడా కరువయ్యారు. ఈ నేపథ్యంలో మెట్ట రైతులు వైపు మొగ్గు చూపుతున్నారు. ఇప్పటికే జిల్లా రైతులు పెద్ద ఎత్తున సాగు చేస్తున్నారు.

- పామ్ ఆయిల్ రైతులకు లాభాదాయక ధరలు
- ఉచిత మొక్కల పంపిణీ
- డ్రిప్ అంతర్ పంటలకు సబ్సిడీ
- సాధారణ పంటలకు ప్రత్యాయన్యం అంటున్న ఉద్యాన శాఖ అధికారులు



మాచవరం, మేజర్ న్యూస్: ఇప్పటివరకు పామ్ ఆయిల్ తోటలంటే పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి ,కృష్ణాజిల్లాలే గుర్తుకొస్తాయి. రెండు మూడేళ్లుగా పల్నాడు జిల్లాలోనూ ఈ సాగు క్రమంగా పెరుగుతుంది. అనుకూల వాతావరణం భూసారం, నీటి లభ్యత వంటి అంశాలపైన ఉద్యాన శాఖ చేసిన సర్వేలు 8 మండలాలు అనుకూలంగా ఉన్నట్లు గుర్తించారు. ఇందులో పిడుగురాళ్ల, అమరావతి రాజుపాలెం బెల్లంకొండ నాదెండ్ల ,ఈపూరు ,మాచవరం సత్తెనపల్లి ,మండలాలు ఉన్నాయి. పామ్ ఆయిల్ గెలలను నేరుగా తోటలోనే కొనుగోలు చేస్తారు. వాచ్య ఆయిల్ అండ్ గ్యాస్ సర్వీసెస్

3 లో



# తిరునాళ్లను తలపించిన బాబా మందిరం వార్షికోత్సవం

- పెద్ద సంఖ్యలో బాబాను దర్శించుకున్న ప్రముఖులు, భక్తులు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి నియోజకవర్గంలోని పెదవడ్లపూడి గ్రామంలో మంగళవారం తిరునాళ్ల వాతావరణం నెలకొంది. భగవాన్ శ్రీ సత్య షిరిడి సాయిబాబా మందిరం 20వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఉదయం 6 గంటలకు బాబాకు అభిషేకాలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. 9 గంటలకు అన్నాభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానాన్ని ప్రారంభించారు.

వివరాలు 4లో...

# విద్యార్థుల కంటి పరీక్షల్లో పొరుగు రాష్ట్రాలకు స్ఫూర్తిగా ఏపీ

- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి
- తెనాలిలో కంటి అద్దాల పంపిణీని ప్రారంభించిన మంత్రులు సత్యకుమార్, నాదెండ్ల మనోహర్

3 లో

# అంగన్వాడి కేంద్రాల దుస్థితి అధ్వాన్నం




3 లో

# జిల్లాలో పన్ను ఎగవేతలు అరికట్టండి

- జీఎస్టీ సమన్వయ సమావేశంలో అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లాలో పన్ను ఎగవేతలను అరికట్టాలని, చట్ట ప్రకారం ప్రభుత్వానికి దక్కాల్సిన ప్రతి ఒక్క రూపాయి వసూలయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులను ఆదేశించారు. నరసరావుపేటలోని

3 లో




## దళితుల పట్ల వివక్షత ప్రదర్శిస్తున్న ఏఎన్యూ రెక్టార్‌ను

# తక్షణమే పదవి నుండి తొలగించాలి



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో దళిత విద్యార్థుల పట్ల మరియు టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పట్ల పట్ల వివక్షతతో దురుద్దేశపూర్వకంగా వ్యవహరిస్తూ అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నటువంటి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం రెక్టర్ గా పని చేస్తున్నటువంటి ప్రొఫెసర్ శివరాం ప్రసాదుని తక్షణమే రెక్టార్ పదవి నుండి తొలగించాలని ఎస్సి ఎస్టీ, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్, గిరిజన విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు పాండు నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుంటూరులోని అరండల్ పేటలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాండు నాయక్ మాట్లాడుతూ రెక్టర్ గత కొంతకాలంగా విశ్వవిద్యాలయంలోని టీచింగ్, నాన్ టీచింగ్ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ మీద కక్షపూరితంగా వ్యవహరిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని, కామర్స్ డిపార్ట్మెంట్లో స్కాలర్సు వైవా జరగాలంటే వారి దగ్గర నుంచి డబ్బులు తీసుకుని వైవా కండక్ట్ చేస్తున్నారని వీటి పైన తక్షణమే విచారణ జరిపించాలన్నారు. ఉద్యోగులు రెక్టారుకు అనుకూలంగా ఉంటే ఒక మాదిరి, లేనివారిని ఒక మాదిరి చూస్తూ ఇబ్బందులకు గురి చేయడం కరెక్ట్ కాదన్నారు. సామాజిక న్యాయం, సామాజిక అభివృద్ధి లక్ష్యంగా సాగుతున్న ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు గురి చేసే విధంగా వ్యవహరిస్తున్న రెక్టార్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూనివర్సిటీ అధికారులు తక్షణమే ఆయనను ఆ పదవుల నుంచి తొలగించకపోతే ఈ మొత్తం వ్యవహారాన్ని విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తామని ఆయన తెలిపారు. అదేవిధంగా అనేక సంవత్సరాలుగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ కొనసాగుతున్న సామాజిక న్యాయాన్ని రెక్టార్ పదవిని ఎస్సీ ఎస్టీలకు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.



## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**– జిల్లా ప్రధాన కార్యదర్శి కాసారాంబాబు పిలుపు**

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట ఎన్జీవో కాలనీ ఆయిల్ మిల్లు వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించడం జరిగింది 12వ తేదీన బస్టాండ్ దగ్గర నుండి గాంధీ పర్ వరకు నిరసన ర్యాలీ జరుగుతుందని ఈ కార్యక్రమంలో కామ్రేడ్స్ అందరూ పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి కాసారాంబాబు పిలుపునిచారు. 8 గంటల పని దినం కొనసా గించాలని అదేవిధంగా లేబర్ కోడ్స్ ని రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, పండించిన పంటకు గిట్టుబాటు ధర కావాలని, మోడీ వినాచకారా ఆర్థిక విధానాలను విన్నాడాలని కార్మిక చట్టాన్ని పునరుద్ధరించాలని, డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి సిహెచ్ సత్యనారాయణ రాజు, ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పలపాటి రంగయ్య, ఏఐటియుసి ఏరియా కార్యదర్శి ఎస్కె చిన్న జాను సైదా, సిపిఐ మండల కార్యదర్శి రోడ్డ అంజిరెడ్డి, కోయ శీను, ఏఐటియుసి నాయకులు పూర్ణచందర్రావు, చంద్రపాలు శీను, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

## 18 నుండి టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు -2026 కు పరీక్షలు

**గుంటూరు మేజర్ న్యూస్:** టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు -2026 (టి.సి.సి.) (డ్రాయింగ్, టైలరింగ్, ఎంబ్రాయిడరీలో లోయర్ గ్రేడ్, హయ్యర్ గ్రేడ్) పరీక్షలను ది.18-02-2026 నుండి 21-02-2026 వరకు నిర్వహిస్తున్నట్లు గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి, డాక్టర్ షేక్ సలీం భాషాగ ఒక ప్రకటనలో తెలిపారు కావున అభ్యర్థులు పరీక్ష హాల్ టికెట్లను ఝఝ.ఎంఖుజూ.శీతీస్త్ర అన్లైన్లో ఉన్న వెబ్సైట్ చిరునామాలో అందుబాటులో ఉంటాయన్నారు. అభ్యర్థులు వెబ్ సైట్ లో డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడమైనది. 1. స్టాల్ బాలికల ఉన్నత పాఠశాల, నగరంపాలెం, గుంటూరు నందు టైలరింగ్, ఎంబ్రాయిడరింగ్ 2. హిందు కాలేజి హై స్కూల్, మార్కెట్ సెంటర్, గుంటూరు నందు డ్రాయింగ్ జరుగునని, ఈ పరీక్షలు ప్రతిరోజు ఉదయం 10:00 గంటల నుంచి 1:00 గంటల తిరిగి మధ్యాహ్నం 2-00 గంటల నుండి 5:00 వరకు వరకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రమునకు ఒక గంట ముందుగా హాజరు కావాలి. హాల్ టికెట్ తో పాటు ప్రభుత్వ గుర్తింపు ఉన్న ఆధార్ కార్డు, పాన్ కార్డు, తేదా డ్రైవింగ్ లైసెన్సు వెంట తీసుకొని పరీక్షా కేంద్రమునకు హాజరు కావాలన్నారు.

# అధిక ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం ఉధృతం

**– మోహన్ బాబు, యూనివర్సిటీ ఫోటో దగ్ధం**
**– ఎస్ఎఫ్ఐ, ప్రజా సంఘాల హెచ్చరిక**




గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్: మోహన్ బాబు యూనివర్సిటీలో పెరుగుతున్న అధిక ఫీజుల దోపిడీకి వ్యతిరేకంగా కలెక్టర్ కార్యాలయం వద్ద శాంతియుత నిరసన తెలియజేసేందుకు వెళుతున్న తిరుపతి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్, జిల్లా ఉపాధ్యక్షులు వినోద్ లను మోహన్ బాబు యూనివర్సిటీ అనుచరులు బలవంతంగా కిడ్నాప్ చేయడం అత్యంత దుర్మార్గమైన, ప్రజాస్వామ్య విరుద్ధ చర్య అని ఎస్ఎఫ్ఐ ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో మోహన్ బాబు అలాగే యూనివర్సిటీ ఫోటో ను గుంటూరు నగరంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట దగ్ధం చేశారు.కిడ్నాప్ చర్యను తీవ్రంగా ఖండించాయి. విద్యను వ్యాపారంగా మార్చి, విద్యార్థులుతల్లిదండ్రులపై భారం మోపుతున్న అధిక ఫీజులకు వ్యతిరేకంగా గొంతు విప్పితే కిడ్నాప్‌లకు పాల్పడడం చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్న చర్యలో బాధ్యులైన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ యశ్వంత్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యవక్తులుగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్. సమీర్, డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ కృష్ణ కాంత్, ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎంఏ చి, ఐద్వా మహిళా సంఘం కళ్యాణి, సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణరావు, ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి బి సౌమ్య హాజరైన వారు సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి అనురాధ,ఆవాజ్ జిల్లా కార్యదర్శి భాషా, సిఐటియు నగర కార్యదర్శి ముత్యాలరావు, ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షులు కిరణ్ దాసరి, జిల్లా కమిటీ సభ్యులు అభి, ఎస్ఎఫ్ఐ నగర కమిటీ సభ్యులు ఉన్నతి, స్వేచ్ఛ, సిఐటియు నాయకులు కే శ్రీనివాసరావు,ఖాసిం షహీద్, ఖాసిం వలి, శంకర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ ఫిలిం కళాకారులను ప్రభుత్వం గుర్తించడం శుభపరిణామం: మా ఏపీ వ్యవస్థాపకులు దిలీప్ రాజా



**తెనాలి, మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగకు ముందు మా ఏపి సంస్థ నిర్వహించిన రాష్ట్ర స్థాయి షార్ట్ ఫిలిం పోటీలలో విజేతలుగా నిలిచిన కళాకారులను ప్రభుత్వం గుర్తించి ఆహ్వానం పలకడం పట్ల మా ఏపి సంస్థ వ్యవస్థాపకులు, దర్శకులు దిలీప్ రాజా హర్షం వ్యక్తం చేశారు. స్థానిక సుల్తానాబాద్ ఆలపాటి నగర్ లోని మా ఏపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం ద్వారా దర్శకుడు దిలీప్ రాజా వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షార్ట్ ఫిలిం ఫెస్టివల్స్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించినందుకు ప్రభుత్వం గుర్తించడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రస్థాయి షార్ట్ ఫిలిం ఫెస్టివల్స్ లో, ప్రథమ బహుమతి పొందిన, వైజాగ్ స్టీల్ ప్లాంట్ కథా వస్తువుగా తీసిన షార్ట్ ఫిలిం మహావృక్షం ప్రథమ బహుమతి పొందగా, సింహాద్రి అప్పన్న ద్వితీయ బహుమతిని, అబద్ధం వర్సెస్ నిజం తృతీయ బహుమతిని గెలుచుకున్నాయని ఆ విజేతలతో పాటు నటనపరంగా తమ ప్రతిభను కనబరిచిన ఉత్తమ కళాకారులను కూడా ఆహ్వానించారని తెలిపారు. షార్ట్ ఫిలిం రంగంలో ప్రతిభను కనబరిచే వారికి ప్రభుత్వ గుర్తించడం శుభ పరిణామం అన్నారు. గతంలో ఎన్నడూ ఇటువంటి అవకాశాలు షార్ట్ ఫిలిం నిర్మించిన వారికి లభించలేదని కూటమి ప్రభుత్వ నేతలకు ధన్యవాదాలు తెలిపారు. సినిమా ఆటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ఆహ్వానం మేరకు రాష్ట్ర రాజధాని అమరావతిలోని సచివాలయానికి విజేతలతో కలిసి, మధ్యాహ్నం మూడు గంటలకు వెళుతున్నట్లు దిలీప్ రాజా వివరించారు. మహావృక్షం షార్ట్ ఫిలిం దర్శకుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ వైజాగ్ స్టీల్ ప్లాంట్ ద్వారా ఎంతోమంది ఉపాధి అవకాశాలు పొందుతున్నారని, ఆ మహా వృక్షాన్ని నిలబెట్టుకునేందుకు ఎన్నో ఉద్యమాలు జరిగాయన్న కథాంశంతొ తీసిన షార్ట్ ఫిలింకు, మా ఏపీ సంస్థ నిర్వాహకులు దర్శకుడు దిలీప్ రాజా గుర్తించి, అవకాశం కల్పించడం ప్రభుత్వ దృష్టికి వెళ్లే అవకాశం లభించడం ఆనందంగా, ఉందన్నారు. అనంతరం రాష్ట్రస్థాయి షార్ట్ ఫిలిం ఫెస్టివల్స్ లొ, బహుమతులు పొందిన సంస్థల కళాకారులతో దర్శకుడు దిలీప్ రాజ అమరావతి తరలివెళ్ళారు. సమావేశంలో వేమూరు విజయభాస్కర్, రాచూరు సునీత, ఉత్తమ నటి సుజిత, పవన్ శర్మ, మోహన్, ఈశ్వర్ త్రివిక్రమ్, నరేష్ ధోనె తదితర కళాకారులున్నారు.

## మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలల్లో డిఈఓ తనిఖీలు

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం బాషా గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని ఎస్ జి ఎన్ కే రైలు పేట, ఎస్ జె ఆర్ ఆర్ ఎం మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల లను తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థుల హాజరును, వారి సామర్థ్యాలను పరిశీలించి 10వ తరగతి విద్యార్థులకు జరుగుతున్న 100 రోజుల ప్రణాళికను పరిశీలించి విద్యార్థులు రాసిన పరీక్షలను పరిశీలించి ఆన్లైన్లో హాజరు ఏ విధంగా ఉందో ప్రధానోపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు రాని విద్యార్థులవివరాలను తెలుసుకొని వారి తల్లిదండ్రులతో మాట్లాడి కారణాలు తెలుసుకోవాలని అన్నారు.





## 9 లోగా పుస్తకాలు

# పంపిణీకి ఇ కెవైసి చేయాలి

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీకి ముందుగా రైతులకు ఈ నెల 9వ తేదీ లోగా ఇ కెవైసి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్, రాష్ట్ర భూ పరిపాలనా శాఖ ముఖ్య కమిషనర్ జి.జయలక్ష్మి ఆదేశించారు. మంగళవారం రీ సర్వే, పట్టాదార్ పాస్ పుస్తకాల రెండవ విడత పంపిణీ, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్, రాష్ట్ర భూ పరిపాలనా శాఖ ముఖ్య కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలన్నారు. రైతులకు ఎక్కడా ఏ సమస్య రాకుండా పాస్ పుస్తకాల పంపిణీని పూర్తిచేయాలన్నారు. ప్రతి నెల 10వ తేదీ లోగా ఇ కెవైసి ప్రక్రియ పూర్తి చేయాలని, 15వ తేదీ వరకు అన్ని పరిశీలనలు పూర్తి చేసి పంపిణీ ఏర్పాటు చేయాలని సూచించారు. రెవిన్యూ క్లినిక్ లలో వచ్చే అంశాలను స్పష్టంగా పరిశీలించి వేగంగా పరిష్కారం చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల చూపు.. పామాయిల్ వైపు

మొదటి పేజీ తరువాయి

సమస్యకు 6 మండలాలు, గోద్రెజ్, ఆగ్రోవేట్ సంస్థకు రెండు మండలాలు కేటాయించారు. ఈ రెండు సంస్థలు రైతులకు మెలకువలు నేర్పటంతో పాటు మద్దతు ధరకే పామాయిల్ కొనుగోలు చేస్తున్నారు. ఒక్కొక్క ఎకరాకు 57 మొక్కలు, ఒక మొక్క రూ 193 , 100% రాయితీ ఇస్తారు. ఎకరాకు రూ 2100, పామాయిల్, మొక్కలు మొక్కల యాజమాన్య పద్ధతులు ఒక సంవత్సరం నుండి నాలుగు సంవత్సరాలు వరకు ఇస్తారు. రూ 2100 అంతర పంటలు ఒక ఎకరాకు నాలుగు సంవత్సరాలు పాటు ఇస్తారు. డ్రిప్ కొరకు ఎస్సి, ఎస్టీలు 5 ఎకరాల్లోపు 100% రాయితీ, బీసీ ఓసీ జనరల్ 5 ఎకరాల లోపు రైతులకు 90% రాయితీ అందజేయడం జరుగుతుంది. పది ఎకరాల లోపు ఉంటే 70% రాయితీ 10 ఎకరాల పైన ఉంటే 50% రాయితీ ఇవ్వటం జరుగుతుంది. మాచవరం మండలంలో 2024 బిబి2025 సంవత్సరానికి గాను 200 ఎకరాలు, 2025బి2026 230 ఎకరాలు మొత్తం 430 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ తోటలకు పెంపకం జరుగుతుంది. ప్రభుత్వ నిర్మించిన ధరలకు కంపెనీ వారు ఆయిల్ అండ్ గ్యాస్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కొనుగోలు చేస్తుంది. మూడు మండలాల్లో 2024 బిబి2025 సంవత్సరాలకు 510 ఎకరాలు,2025 - 2026 సంవత్సరానికి 420 ఎకరాలు సాగు చేయడం జరుగుతుందని పిడుగురాళ్ల హెచ్ ఓ అరుణ భాయ్ తెలిపారు.

### ఉచితంగా మొక్కల పంపిణీ...



పామాయిల్ సాగుకు ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్నాము. ఉచిత మొక్కల తో పాటు, రాయితీ, అంతర పంటలకు గాను ప్రోత్సహకాలు అందిస్తున్నారు.

**- అరుణ భాయ్ హెచ్ఓ పిడుగురాళ్ల**

### ప్రత్యామ్నాయంగా పామ్ ఆయిల్



మండలంలోని కొత్త గణేష్ పాడు గ్రామంలో మండలంలోని కొత్త గణేష్ పాడు గ్రామంలో 1.50 సెంట్లు పామాయిల్ సాగు ప్రారంభించాను. ఉద్యాన శాఖ అధికారులు భూములు పరిశీలించి అనుకూలమని తేల్చారు. మిర్చి పత్తి పంటలలో వరస నష్టాల నేపథ్యంలో దీర్ఘకాలకు ఉద్యాన పంటలవైపు మొగ్గ చూపుతున్నామన్నారు. సాగు చేసి అంతర పంటలకు వెసులుబాటు ఉండటం రైతులకు మేలు జరుగుతుంది.

**- పొందూరి నరసింహారావు. కే.జీ పాడు రైతు**

### పామాయిల్ ధరలు ఎక్కువగా ఉంటాయి



పామాయిల్ ధరలు ఎక్కువగా ఉంటాయి. కోసం కూటమి ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తోందన్నారు.

**- మాలపాటి మల్లయ్య రైతు కొత్తపాలెం**



# అంగన్వాడి కేంద్రాల దుస్థితి అధ్వాన్నం

**- పిల్లలకు తాగునీరు కూడా దొరకని పరిస్థితి**

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్:** నకరికల్లు ప్రాంతంలోని త్రిపురపురం గ్రామంలోని అంగన్వాడి కేంద్రాల పరిస్థితి అద్వానం గా మారిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నా రు. చిన్నారులకు అందాల్సిన మౌలిక సదుపాయాలు సరిగా లేకపోవడంతో పిల్లలు ఇబ్బందులు పడుతు న్నారని తల్లిదండ్రులు చెబుతున్నారు. ప్రత్యేకంగా తాగునీటి సౌకర్యం లేకపోవడం గమనార్హం. కేంద్రాల్లో మంచినీరు అందుబాటు లో లేకపోవడంతో పిల్లలే తమ ఇళ్ల నుంచే నీరు తీసుకువస్తున్న పరిస్థితి నెలకొంది. ఇది చిన్నారు ల ఆరోగ్యంపై ప్రభావం చూపే అవకాశం ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే, సాక్షం కింద విడుదలైన నిధుల వినియోగంపై కూడా అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. నిధుల వినియోగంపై పారదర్శకత లేకపోవ దంతో సంబంధిత ఉన్నతాధికారులు దర్యాప్తు చేసి నిజానిజాలు వెలికితీయాలని స్థానికులు కోరుతు న్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులను సంప్రదించగా, ఫిర్యాదులు అందితే పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటా మని తెలిపారు.

# జిల్లాలో పన్ను ఎగవేతలు అరికట్టండి

మొదటి పేజీ తరువాయి

స్థానిక కలెక్టరేట్ ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం జీఎస్టీ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు పన్ను వసూళ్ల విషయంలో పన్నుల శాఖకు సహకరిం చాలన్నారు. శాఖల వారీగా వ్యాపారాలలో ఉన్న సంస్థల వివరాలు పన్నుల శాఖకు ఇవ్వా లన్నారు. ఆయా సంస్థలు సక్రమంగా పన్నులు చెల్లించడం ద్వారా మాత్రమే దీర్ఘకాలం వ్యాపా రంలో కొనసాగలరని స్పష్టం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు వాణిజ్య పన్నుల శాఖ గుంటూరు జాయింట్ కమిషనర్ జాన్ స్టీవెన్ పాత్రో, డిప్యూటీ కమిషనర్ జి మురళీ కృష్ణ, ఎల్డీఎం రామ్ ప్రసాద్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## మురుగు నీటి తరలింపు ను పరిశీలించిన కమీషనర్



**తెనాలి, మేజర్ న్యూస్ :** స్థానిక ఎడ్ల లింగయ్య నగర్ కాలనీ వద్ద రైల్వే శాఖ వారు నిర్మిస్తున్న కల్వర్టు నిర్మాణ పనుల కారణంగా ఏర్పడ్డ మురుగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఏర్పాటుచేసిన ప్రత్యామ్నాయ పనులను మంగళవారం మున్సిపల్ కమిషనర్ రామా అప్పలనాయుడు,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు తదితరులతో కలిసి పరిశీలించారు. ఆయిల్ ఇంజన్ల ద్వారా నీరూ తోడుతున్న విధానాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. నీటిపారుదలకు ఇబ్బందులు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు.

# విద్యార్థుల కంటి పరీక్షల్లో పొరుగు రాష్ట్రాలకు స్ఫూర్తిగా ఏపీ



గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్: విద్యార్థులకు కంటి పరీక్షల నిర్వహణలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం పొరుగు రాష్ట్రాల వారికి ఆదర్శంగా ఉందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. గుంటూరు జిల్లా తెనాలి పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత కళ్లజోళ్ల పంపిణీ ప్రారంభ రాష్ట్ర కార్యక్రమం మంగళవారం సాయంత్రం జరిగింది. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, కంటి అద్దాలను అందచేశారు. దీనినకి అనుగుణంగా ఇతర జిల్లాలోని విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ ప్రారంభమైంది. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడారు. “జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమం కింద కిందటేడాది నిర్దిష్ట ప్రమాణాలు అనుసరించి రాష్ట్రంలో ఎంపికచేసిన పాఠశాలల్లో పరీక్షలు జరిపి 94,689 మందికి కంటిచూపులో ఉన్న లోపాల కారణంగా కళ్లజోళ్లు అవసరమని తేలింది. పారా మెడికల్ ఆఫాల్మిక్ ఆఫీసర్స్/పారా మెడికల్ ఆఫాల్మిక్ అసిస్టెంట్ను ద్వారా పరీక్షలు జరిగాయి. 6/12 కంటే తక్కువ కంటి చూపు ఉన్న వారిలో 90,000 మందికి కంటి అద్దాలను ఇవ్వాలని కేంద్రం రాష్ట్రానికి లక్ష్యాన్ని నిర్దేశించింది. అయితే అదనంగా ఆరు శాతం విద్యార్థులకు కంటి అద్దాలు వైద్య ఆరోగ్యశాఖ అందజేస్తుంది. పాఠశాల విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు, కళ్లజోళ్ల పంపిణీలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ అనుసరిస్తున్న ఉత్తమ విధానాలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. 2024-25లో లక్ష్యం 90వేల మందికి కంటి అద్దాలు ఇవ్వాలన్న లక్ష్యం ఉన్నా 1,89,102 మందికి ఇచ్చారు. 2025-26లో ఇప్పటికే 94,689 మందికి కంటి అద్దాలు ఇచ్చేందుకు ఏర్పాట్లు జరిగాయి. లక్ష్యానికి మించి విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ ఇవ్వడానికి సేవా సంస్థలు ముందుకు వస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ చొరవ కారణంగా సేవా సంసల నుంచి స్పందన బాగా కనిపిస్తోంది. వార్షిక లక్ష్యాలను సాధించడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చూపుతున్న చొరవ పొరుగు రాష్ట్రాలకు స్ఫూర్తిగా ఉందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ (జాతీయ అంధత్వ నివారణ సంస్థ) కొనియాడింది అంతేకాకుండా వార్షిక లక్ష్యం కింద నిర్దేశించిన 90వేల కంటి అద్దాల పంపిణీని 2026-27లో 2.50 లక్షలకు పెంచింది. దీనివల్ల రూ. 7.70 కోట్ల వరకు ఖర్చు అవుతుంది“ అని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వివరించారు. ఆర్బీఎస్ కే ద్వారా విద్యార్థుల ఆరోగ్యానికి భరోసా కలిపిస్తున్నామని తెలిపారు విద్యార్థుల్లో ఉన్న రక్తహీనత సమస్య పరిష్కరించేందుకు ప్రాథమిక దశలోనే వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. బాలికలకు శానిటరీ న్యాప్కిన్స్ పంపిణీ, ఇతర ఆరోగ్య కార్యక్రమాలు చేబడతున్నామ న్నారు. మంత్రి నాదెండ్ల విజ్ఞప్తి మేరకు తెనాలి లో వంద పడకలతో క్రిటికల్ కేర్ బ్లాక్ ఏర్పాటుకు, రూ.25 లక్షలతో ఆయుష్




ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రిని మంజూరు చేసినట్లు తెలిపారు. టిఫా స్కాన్ సెంటరును కూడా ఏర్పాటుచేశామన్నారు.క్యాన్సర్ కేసుల నియంత్రణకు అందరూ సహకరించాలని మంత్రి శ్రీ సత్య కుమార్ విజ్ఞప్తి చేశారు. 6వ శాతం కేసులను ముందస్తు జాగ్రత్తలతోనే నియంత్రిచొని తెలిపారు

### సత్యకుమార్ ను ప్రశంసించిన మంత్రి నాదెండ్ల

రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు చిన్న వయసులోనే కంటి చూపులోని లోపాలు గుర్తించి కళ్లజోళ్ల పంపిణీ చేయడం ద్వారా మంచి ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో ఉంటూ జాతీయ స్థాయిలో గుర్తింపు కలిగిన మంత్రి సత్యకుమార్ యాదవ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖలో మంచి సంస్కరణలు తెస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ కంటి అద్దాల్లో సమస్యలు ఉంటే విద్యార్థుల ఉపాధ్యాయులకు తెలియచేయాలని కోరారు.

# తిరునాళ్లను తలపించిన బాబా మందిరం వార్షికోత్సవం



మొదటి పేజీ తరువాయి

## బాబాను దర్శించుకున్న ప్రముఖులు







పెదవడ్లపూడి లోని శ్రీ సత్య షిరిడి సాయిబాబా మందిరం 20వ వార్షికోత్సవం సందర్భంగా మందిరం ఉదయం నుండి భక్తులతో పోటెత్తింది. రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్, రెవిన్యూ శాఖ రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోడియా, ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు, మాజీ రాజ్యసభ సభ్యుడు గరికపాటి మోహన్ రావు, కోమటి జయరాం, 20 సూత్రాల కమిటీ చైర్మన్ లంక దినకర్, రాష్ట్ర పద్మ శాలి కార్పొరేషన్ నందం అబద్దయ్య తదితరులు బాబాను దర్శించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ పాతూరు నాగభూషణం, పాతూరి సుధారాణి దంపతులు ఆలయ మర్యాదలతో వీరికి స్వాగతం పలికి, శాలువా, బాబా చిత్రపటంతో సత్కరించారు.

## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

బాబా మందిరం వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. శాస్త్రీయ నృత్యాలు భక్తి పాటలు, సినీ సంగీత విభావరి, హాస్య సన్నివేశాలు, మిమిక్రీ, డూప్ స్టార్స్ వేసిన నృత్యాలు ప్రేక్షకులను ఆనంద డోలికల్లో తేలింప చేశాయి. ఈ కార్యక్రమంలో చైర్మన్ రామినేని ధర్మ ప్రచారక్, మందిరం నిర్వహణ కమిటీ సభ్యులు పాతూరి శ్రీనివాసరావు, పాతూరి సాయి కృష్ణ, స్థానిక నాయకులు శరత్, ఏళ్ళ ప్రవీణ్, గడ్డిపాటి సాంబశివరావు, అమ్మయ్య చౌదరి, మందిరం ఈవో సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.




# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత యోగ శిక్షణ

### – ఈ నెల 12 నుండి ప్రారంభం

**తెనాలి, మేజర్ న్యూస్ :** రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంటపురం ఆధ్వర్యంలో యోగా గురువు మేడూరి ఉదయ్ భాస్కర్ పర్యవేక్షణలో ఉచిత యోగ శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నల్లూరి వెంకటేశ్వరరావు, గుమ్మడి వెంకటనారాయణ లు తెలిపారు. ఈ నెల 12 నుండి తెనాలి బస్టాండింగ్ అవుట్ గెట్ ఎదురుగా గల ఈ కన్వెన్షన్ లో నిర్వహించనున్నట్లు తెలిపారు. మంగళవారం ఈ కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ యోగా శిక్షణ తరగతులకు తెనాలి పరిసర ప్రాంత ప్రజలు యోగ తో ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాల్సిందిగా కోరారు. ఈ యోగా క్లాసులు ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు నిర్వహించనున్నామని చెప్పారు. ఈ సదవకాశాన్ని అందరూ ఉపయోగించుకోవాల్సిందిగా కోరారు. వివరములకు యోగా గురువు మేడూరు ఉదయభాస్కర్ ఫోన్ నెంబర్ 9441410207 కు సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో యోగా గురువు మేడూరి ఉదయభాస్కర్, అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణ చంద్, కార్యదర్శి ఎలెక్ట్ మల్లాది అర్జున్, తిరుమల శెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు.

# పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేసిన కలెక్టర్



**తెనాలి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గుడివాడ గ్రామంలో పట్టాదారు పాస్ పుస్తకాలను జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పంపిణీ చేశారు. క్యూఆర్ కోడ్, విశిష్ట సంఖ్యతో ఉన్న, భూమి వివరాలతో కూడిన రాజ ముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను తెనాలి మండలం గుడివాడ గ్రామంలో మంగళవారం ఆమె రైతులకు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు, భూ యజమానుల ఆస్తులకు భద్రత కల్పించేలా నూతన టెక్నాలజీతో పట్టాదారు పాస్ పుస్తకం తయారు చేసినట్టు చెప్పారు. గ్రామసభలు నిర్వహించి పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఎక్కడా వివాదాలకు తావివ్వకుండా రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నామని చెప్పారు. జారీ చేసిన పట్టాదారు పాస్ పుస్తకంపై క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే భూమి వివరాలు తెలుస్తాయని చెప్పారు. ప్రభుత్వం ముద్రించిన పట్టాదారు పాస్ పుస్తకంతో అస్థి పై పూర్తి భరోసా లభిస్తుందని పేర్కొన్నారు. ఇకేవైసీ పూర్తి అయ్యాకే పాస్ పుస్తకం ముద్రించి జారీ చేయడం జరిగిందన్నారు. దేశంలో ఆంధ్ర ప్రదేశ్ ఒక రోల్ మోడల్ గా రీ సర్వే ప్రాజెక్ట్ ను తీసుకువచ్చిందని, సైంటిఫిక్ గా డ్రోన్, రూటర్లతో రీ సర్వే కార్యక్రమం చేపట్టడం. జరిగిందన్నారు. గ్రామ సభలు నిర్వహించి లోపాలు సవరించి తయారు చేయడం జరిగిందని చెప్పారు. రీ సర్వే ద్వారా నిజమైన హక్కుదారుకు వారి పేరున పట్టాదారు పాసు పుస్తకాలను అందించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీని తనిఖీ చేశారు. కార్యక్రమంలో తహసిల్దార్ కె వి గోపాల కృష్ణ, పలువురు టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# 5న రాజ్యాంగ నిర్మాణం పీఠిక-ముఖ్యాంశాలు పుస్తకావిష్కరణ సభ

**గుంటూరు మేజర్ న్యూస్:** రాజ్యాంగ చర్చావేదిక ఆధ్వర్యంలో 5వ తేదీ గురువారం మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్ .లక్ష్మణరావు రచించిన భారత రాజ్యాంగ నిర్మాణం- రాజ్యాంగ పీఠిక ,భారత రాజ్యాంగం -ముఖ్యాంశాలు పుస్తకాల ఆవిష్కరణ సభ నిర్వహిస్తున్నట్లు రాజ్యాంగ చర్చా వేదిక అధ్యక్ష, కార్యదర్శులు నడింపల్లి గురుదత్, అవధానులహరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు .2/1 బ్రాడీపేటలో ని బాలానంద కేంద్రం మీటింగ్ హాల్లో గురువారం సాయంత్రం 6 గంటలకు నిర్వహించే ఈ పుస్తకావిష్కరణ సభలో ప్రొఫెసర్ డి ఏ ఆర్ సుబ్రహ్మణ్యం, రాజ్యాంగ నిర్మాణం -పీఠిక పుస్తకాన్ని, హైకోర్టు న్యాయవాది నర్రా శ్రీనివాసరావు రాజ్యాంగం- ముఖ్యాంశాలు పుస్తకాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు. నగర పౌరులు, న్యాయవాదులు అధిక సంఖ్యలో ఈ పుస్తకావిష్కరణ సభకు హాజరు కావాలని వారు ఆ ప్రకటనలో కోరారు.



# ఘనంగా ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలు

తెనాలి, మేజర్ న్యూస్ : స్థానిక షరాఫ్ బజార్ లోని శ్రీ సువర్చల సమేత శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా మంగళవారం పుష్ప ఉత్సవం కనుల పండుగ నిర్వహించారు. స్వామివారిని, అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించిన మండపం పై వేంచేసి వివిధ రకాల పుష్పాలతో విశేష పుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి హరిప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన పుష్ప ఉత్సవ కార్యక్రమంలో శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి సంకీర్తన సభ్యులు పాల్గొని శ్రీ విష్ణు సహస్రనామం, అన్నమాచార్య కీర్తనలను ఆలపించారు. భక్తుల విశేష సంఖ్యలో పాల్గొని పుష్పాలంకరణతో ఉన్న ఆంజనేయ స్వామి, సువర్చన అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ వంశ పారంపర్య అర్చకులు రొంపిచర్ల శ్రీనివాస మూర్తి నేతృత్వం లో జరిగిన కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు ఆర్ వి కిరణ్ కుమార్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయాన్ని ప్రత్యేక అలంకరణతో, విద్యుత్ దీపాలతో శోభాయ మానంగా తీర్చిదిద్దారు.

# ఈ క్రాప్ బుకింగ్ అందరూ 100 శాతం పూర్తి చేయాలి

**ప్రత్తిపాడు మేజర్ న్యూస్:** పెదనందిపాడు మండలంలోని అన్నపర్రు, కొప్పర్రు గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి ఐసుబ్రహ్మణ్యం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుంటూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్. మోహన్ రావు హాజరైనారు. రైతులకు ఈ క్రాప్ బుకింగ్ కచ్చితంగా అందరూ 100 శాతం చేపించుకోవాలని రైతులకు సూచించారు.అదేవిధంగా రైతుల ఫోన్ లోనే పంట చేసుకునేటువంటి సదుపాయం ఉందని ఏపీఏఐఎంఎస్ 2.0 యాప్ ప్లే స్టోర్ లో డౌన్లోడ్ చేసుకొని, ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలియజేశారు. అనంతరం కొప్పరు గ్రామాన్ని సందర్శించి సాగులో ఉన్న శనగ పంటను పరిశీలించి, వేరు కుళ్ళు తెగులు ఎండు తెగులు ప్రధాన సమస్యలు కనుక రైతులు 1కేజీ ట్రైకోడెర్మా విరిడి ని 100 కేజీ ల మాగిన పశువుల ఎరువులో కలిపి 21 రోజుల వరకు తేమవుండేటట్లు చూసుకొని 5 కేజీ ల వేపపిండి ని కలిపి ఆఖరి దుక్కిలో వేసుకోవాలని తెలిపారు. అదే విధంగా విత్తనం వేసేటప్పుడు ఒక కేజీకి 10 గ్రాములు విరిడి ని విత్తన శుద్ధి చేసుకున్నట్లయితే పై తెలిపిన వేరు కుళ్ళు ఎండు తెగులు నివారించుకోవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఐసుబ్రహ్మణ్యం ఎఇఓ ప్రవీణ్ వీహెచ్ఏ గోపీనాథ్ పాల్గొన్నారు.





# దేశవ్యాప్త సమ్మెకు ఆశా కార్యకర్తల మద్దతు

**కొల్లిపర, మేజర్ న్యూస్ :** కార్మిక వర్గానికి ఇప్పుడు ఉన్న హక్కులను హరించటానికి లేబర్ కోడలు తీసుకొచ్చారని వాటిని రద్దు చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు ఈనెల 12న సమ్మెకు పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 12వ తేదీన జరిగే సమ్మెలో కొల్లిపర మండలంలోని ఆశ కార్యకర్తలు పాల్గొంటారని తెలియజేస్తూ మంగళవారం మున్నంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి డాక్టర్ గంట నేహా కు వినతి పత్రం అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు ములకా శివ సాంబిరెడ్డి మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుండి కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం తుంగలో తొక్కి కార్పొరేట్లకు అనుకూలంగా లేబర్ కోడ్లు తీసుకురావటం జరిగిందని తెలిపారు. దీని కారణంగా కార్మికులు యూనియన్ పెట్టుకునేందుకు సమ్మె చేసేందుకు హక్కులేదని పేర్కొన్నారు. పని గంటలు కూడా 8 నుంచి 12 గంటలకు మార్చటం జరిగిందని వివరించారు. గత సంవత్సరం నవంబర్ 21 నుండి లేబర్ కోడ్లు అమలులోకి వచ్చాయి. 29 కార్మిక చట్టాలు నిర్ణయాయని పేర్కొన్నారు. దేశంలో కేరళ రాష్ట్రం ఒకటే లేబర్ కోడ్లు అమలకు నిరాకరించాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో గల పాలక కోటమి ప్రతిపక్ష పార్టీ కలసి దీనికి అనుకూలంగా ఓటు వేయటం అన్యాయం అన్నారు. ఫిబ్రవరి 12వ తేదీన కొల్లిపర అంబేద్కర్ విగ్రహం నుండి జరిగే ప్రదర్శనలు కార్మిక వర్గం మొత్తం పాల్గొని జయప్రదం చేయాలని సాంబిరెడ్డి కోరారు.

# వైద్యుల కొరత అధిగమించేందుకు చర్యలు

**- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**

**- తెనాలిలోని జిల్లా వైద్యశాలను సందర్శించిన మంత్రులు సత్యకుమార్, నాదెండ్ల**



**తెనాలి, మేజర్ న్యూస్ :** సెకండరీ హెల్త్ విభాగంలో వైద్యుల కొరతకు అదిగమించేలా అనేక చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఈ ఏడాది నుంచి పోస్ట్ గ్రాడియేట్ విద్యార్థులను ఆరు నెలల పాటు సెకండరీ హెల్త్ విభాగ వైద్యశాలలో పనిచేసే విధంగా చూస్తున్నట్లు చెప్పారు. తెనాలి జిల్లా వైద్యశాలను మంగళవారం ఆయన పరిశీలించారు. ముందుగా నిర్మాణంలో ఉన్న క్రిటికల్ కేర్ యూనిట్ భవనాన్ని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యశాల ఆవరణలోని వార్డులను పరిశీలించి రోగులకు అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు. అలాగే తల్లిపిల్లల వైద్యశాలలోని ఎస్ఎన్‌సీయు విభాగాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంతో పోల్చుకుంటే ఇప్పుడు వైద్యసేవలు మరింత పెరిగాయన్నారు. ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా వైద్యశాఖలో అనేక మార్పులు తీసుకోస్తున్నట్లు చెప్పారు. ఇటీవల 300 స్పెషలిస్ట్ వైద్యుల పోస్టులను భర్తీ చేయడం జరిగిందన్నారు. ఏరియా, జిల్లా వైద్యశాలల్లో 392 మంది సిబ్బందిని నియమించినట్లు వివరించారు. రానున్న రోజుల్లో వైద్యులు, సిబ్బంది కొరత లేకుండా చూస్తామన్నారు. బ్లడ్ కాంపోనెట్ థెరఫీ యంత్రం, టీఫా స్కాన్, పీపీపీ పద్ధతిలో సీటీ స్కాన్ యూనిట్ వంటివి చేయనున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సౌరబ్ గౌర్, డీసీహెచ్ఎస్ డాక్టర్ రంగారావు, సూపరింటెండెంట్ డాక్టర్ సౌభాగ్యవాణి, ఏవో డాక్టర్ మజీద బేగం, సీనియర్ వైద్యులు డాక్టర్ హనుమంతరావు, పలువురు వైద్యులు పాల్గొన్నారు.

# నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఇన్చార్జిగా దర్శనపు శ్రీనివాస్



**గుంటూరు మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 11 వ తారీఖున రాష్ట్రవ్యాప్తంగా జరిగే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కీలకంగా పని చేసే అవకాశం నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఇన్చార్జిగా ఆంధ్రప్రదేశ్ నుండి రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్ ను తెలంగాణ భారతీయ జనతా పార్టీ నియమించింది.. గతంలో 2018 అసెంబ్లీ ఎన్నికల్లో సత్తుపల్లి ఎన్నికల ఇన్చార్జిగా 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తగూడెం ఎన్నికల ఇన్చార్జిగా దర్శనపు శ్రీనివాస్ కు గత అనుభవాలు దృష్టిలో పెట్టుకొని పార్టీ కోసం కట్టుబడి పనిచేసే శ్రీనివాసకు కీలకమైన నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పనిచేయటం కోసం అవకాశం కల్పించినందుకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మధుకర్ జికి దర్శనపు శ్రీనివాస్ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.

# రేషన్ దుకాణాలలో విస్తృత తనిఖీలు

**- జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ**



**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** జిల్లాలో రేషన్ దుకాణాలలో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా పౌర సరఫరాల అధికారి, వారి సిబ్బందితో కలసి విస్తృతంగా తనిఖిలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఫిబ్రవరి నెలలో రేషన్ పంపిణి జరుగుతున్న పలు చౌక ధరల దుకాణాలలో పౌర సరఫరాల సిబ్బంది ఆకస్మికగా తనఖిలను నిర్వహించి వాటిలో వ్యత్యాసాలు గుర్తించిన రేషన్ దుకాణాల డీలర్లపై 6ఎ, క్రిమినల్ కేసులను నమోదు చేయడం జరిగిందని వివరించారు. గుంటూరు నగరంలో రేషన్ షాప్ నెంబర్ 0781095, 0781106, 0781141 లో తనిఖీలను నిర్వహించగా ఆ దుకాణాల్లో బియ్యం తక్కవగా ఉండటాన్ని గుర్తించడం జరిగిందని తెలిపారు. రేషన్ షాపుల నెంబర్లు 0781003, 0781018, 0781015 లో తనిఖీలను నిర్వహించగా వాటిలో బియ్యం ఎక్కువగా ఉండటాన్ని గుర్తించడం జరిగిందని చెప్పారు. తాడేపల్లి మండల పరిధిలో రేషన్ షాప్ నెంబర్ 0793014 లో తనిఖిలను నిర్వహించగా అచ్చట కూడా బియ్యం తక్కవగా ఉండటాన్ని గుర్తించి డీలర్లపై కేసులను నమోదు చేయడం జరిగిందన్నారు.

**పి.డి.ఎస్ బియ్యం కొనుగోలు, విక్రయాలు జరిపితే నేరం..**

ప్రభుత్వం ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి ఒక కేజీ బియ్యమును 40 రూపాయలు వెచ్చించి ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పేద ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తున్న బలవర్ధకమైన బియ్యాన్ని తమ అవసరాలకే వినియోగించుకోవాలని కార్డుదారులకు విజ్ఞప్తి చేశారు. విటమిన్ బి 12, ఐరన్, ఫోలిక్ యాసిడ్ వంటి బలవర్ధకమైన పోషకములతో కూడినవన్నారు. ఎవ్వరికీ విక్రయించరాదని అన్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థకు చెందిన సరుకులు అమ్మినా, కొనినా తీవ్ర నేరంగా పరిగణించడం జరుగుతుందని స్పష్టం చేశారు. అటువంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# ఘన, ద్రవ వ్యర్థాలను పకడ్బందీగా నిర్వహణ చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా**

**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** జిల్లా పరిధిలోని అన్ని పట్టణ ప్రాంతాల్లో జాతీయ హరిత ట్రిబ్యునల్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఘన, ద్రవ వ్యర్థాలను పకడ్బందీగా నిర్వహణ చేసేలా మున్సిపల్ అధికారులు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జరిగిన డిస్ట్రిక్ట్ ఎన్ జీ టీ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, నగరపాలక సంస్థ కమిషనర్ మయూర్ అశోక్ తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో వ్యర్థాలను ఇంటి నుంచే సేకరించటంతో పాటు, పర్యావరణానికి హానీ లేకుండా నూరుశాతం సక్రమంగా నిర్వహించాలన్నారు. మురుగునీటిని పూర్తి గా శుద్ధి చేయాలన్నారు. తడి వ్యర్థాలతో ఎరువుల తయారీని నివాస ప్రాంతాల్లోని తయారుచేసేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రీసైకిలింగ్ వ్యర్థాలతో సంపద సృష్టించే ప్రాజెక్టులను మరింతగా విస్తరించాలన్నారు. పట్టణాల్లో సీవరేజ్ నీటిని శుద్ధి చేయడానికి అనుగుణంగా ఎస్టీపీ ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వెస్ట్ ను సైతం ప్రభుత్వంతో ఎంఓయూ చేసుకున్న ఏజెన్సీ కి అందించాలన్నారు. అదేవిధంగా ఎన్టీఆర్ క్యాంటీన్ల నిర్వహణ, ఇంటింటికి చెత్త సేకరణ, పబ్లిక్ మరుగుదొడ్లు, శానిటేషన్, డ్రైయిన్లు క్లినింగ్ అంశాలపై పబ్లిక్ పెర్సెప్షన్ లో ప్రజల ఫీడ్ బ్యాక్ మరింతగా మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. నగరపాలక



సంస్థ కమిషనర్ మయూర్ అశోక్ మాట్లాడుతూ నగర పరిధిలో ఇంటింటి నుంచి తడి పొడి చెత్త వేరు చేసి సేకరించటం జరుగుతుందన్నారు. తడి వ్యర్థాలతో వివిధ ప్రాంతాల్లో 100 టన్నుల సామర్థ్యం కలిగిన ఎరువుల తయారీ కేంద్రాలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి డివిజన్ లో వర్మీ కంపోస్ట్ ఎరువుల తయారీ కేంద్రాలను ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ప్రతి రోజు 300 టన్నుల వరకు వ్యర్థాలను జిందాల్ వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ కు పంపిస్తున్నామని తెలిపారు. మెటీరియల్ రీసెక్లింగ్ కు 10 టన్నులు వరకు తరలిస్తున్నామని చెప్పారు. సమావేశంలో ఎంటీఎంసీ మున్సిపల్ కమిషనర్ అలీం బాషా,తెనాలి మున్సిపల్ కమిషనర్ జెఆర్ అప్పలనాయుడు,పోల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ నజీమా బేగం, సీఎంహెచ్ఓ శాంతి కళా, ఈఈ సుందర రామిరెడ్డి,సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ఇంజనీర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుణాళ్ళకు వచ్చే భక్తులకు అన్ని అసౌకర్యాలతో ఆహ్వానించాలి

**- ఎమ్మెల్యే ధూళిపాల నరేంద్ర కుమార్**

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** క్వారీ తిరునాళ్లకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాల నరేంద్ర కుమార్ కోరారు. మంగళవారమ ఉదయము చేబ్రోలు మండలం క్వారీ లో గల శ్రీ బాల కోటేశ్వర స్వామి వారి దేవస్థానం వద్ద మహా శివరాత్రి తిరుణాళ్ళ ఏర్పాట్లపై డివిజన్ స్థాయి అధికారులతో పొన్నూరు శాసన సభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి తెనాలి ఇంచార్జ్ సబ్ కలెక్టర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. సమావేశంలో శాసన సభ్యులు మాట్లాడుతూ వీలైనంత మంది సామాన్య భక్తులు స్వామి వారి దర్శనం చేసుకునేలా చూడాలన్నారు. అధికారులు పోలీస్ యంత్రాంగానికి సహకరించాలని ఎటువంటి శాంతిభద్రతలకు భంగం కలగకుండా చూడాలన్నారు. సామాన్య భక్తులు అధికంగా స్వామి దర్శనానికి వచ్చేలా అభిషేకాలను 6 నుండి 10 గంటల లోపు పూర్తి చేయాలని దేవాదాయ శాఖకు సూచించారు. అలాగే మూడు క్యూలైన్లను కాకుండా రెండు క్యూ లైన్లు ఏర్పాటు చేయాలని , ఒకటి శీఘ్ర దర్శనం అభిషేక దర్శనాలకు , రెండవది సామాన్య భక్తులకు కేటాయించాలన్నారు. 13, 14, 15 తేదీలలో మహా శివరాత్రి పండుగ



నిర్వహించడం జరుగుతుందన్నారు. 13వ తేదీ పొంగలి పశువులను గుడి చుట్టూ తిప్పటం , 14వ తేదీ వాహనాలు , 15వ తేదీన మహా శివరాత్రి పండగ నిర్వహించడం జరుగుతుంద న్నారు. వచ్చే భక్తులకు త్రాగునీరు ఏర్పాటు చేయాలని , శానిటేషన్ పక్కగా చేపట్టాలని పంచాయతీ అధికారికి సూచించారు. అలాగే మెడికల్ డిపార్ట్మెంట్ వారు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు ప్రభల వెంట ఉండి విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు. అక్కడే ఏర్పాటు చేసే ప్రభల దగ్గర ఎలక్ట్రీషియన్ అందుబాటులో వుంచాలన్నారు. ఆర్టీసీ వారు 23 బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారని , భక్తులకు అవసరమైన బస్సులు ఏర్పాటు చేయుటకు ఆర్టీసీ వారు సిద్ధంగా ఉండాలన్నారు. బందోబస్తు ఏర్పాట్లపై పోలీసు శాఖ 500 మందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారన్నారు. శివరాత్రి పండుగ డ్యూటీ చేస్తున్న ప్రభుత్వ అధికారులకు పాసులు మంజూరు చేయాలని , అలాగే పూజారులు పూజకు కావలసిన పూలను ముందుగానే ఏర్పాటు చేసుకోవాలన్నారు. దేవాలయ పునరుద్ధరణ పనులకు ఎస్టిమేషన్స్ అందించాలని దేవాదాయ శాఖ అధికారులకు సూచించడం జరిగిందన్నారు. దేవాలయ పునరుద్ధరణ పనులకు అనువంశిక ధర్మకర్తలు, ప్రజలు సహకరించా లన్నారు. గుండవరం, గొడవర్రు గ్రామాల నుండి వచ్చే ప్రభలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చేరేలా చర్యలు చేపట్టాలన్నారు. రామినేషన్ లేని పౌండేషన్ వారు భక్తులకు త్రాగునీరు , పులిహోర అందిస్తారన్నారు. మహా శివరాత్రి పండుగ అందరి పండుగ అని , స్వామి వారి తిరుణాళ్ళకు లక్షలాది మంది భక్తులు వస్తారని వారికి కావలసిన సదుపాయాల ఏర్పాటు చేయుటకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. సమావేశం అనంతరం మహా శివరాత్రి మహోత్సవము లపై రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో చేబ్రోలు తహసీల్దార్ శ్రీనివాసు శర్మ , తెనాలి డిఎస్పి జనర్ధాన రావు , డివిజన్ స్థాయి అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో శాంతిభద్రతల విఫలం

**- చంద్రబాబు నాయుడు డైవర్షన్ పాలిటిక్స్ చేయడంలో దిట్ట.**




**తాడికొండ మేజర్ న్యూస్:** రాష్ట్రంలో శాంతి భద్రతలు విఫలమయ్యాయని ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు విఫలమవడంతో చంద్రబాబు నాయుడు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని తాడికొండ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ గుంటూరు డిప్యూటీ నగర్ మేయర్ వనమా బాల వజ్రబాబు (డైమండ్ బాబు )అన్నారు.మంగళవారం నాడు తాడికొండ సీఐ కే వాసు కు శాంతిభద్రతల విఫలంపై అర్జీ ఇస్తూ సుప్రీంకోర్టు మార్గదర్శకాలు కు వ్యతిరేకంగా సిబిఐ ఇచ్చిన క్లీన్ చిట్ వ్యతిరేకంగా నియోజకవర్గంలో ఎక్కడైనా ఫ్లెక్సీలు కడితే వారిపై చర్యలు తీసుకోవాలని సిఐని ఆయన కోరారు. అనంతరం వజ్రా బాబు మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు పూర్తిగా విఫలం అవడంతో ప్రభుత్వ వైఫల్యాలు కప్పిపుచ్చటానికి కలియుగ దైవమైన వెంకటేశ్వర స్వామి లడ్డూలు కల్తీ జరిగిందని చెప్పటమే ఈ డైవర్షన్ పాలిటిక్స్ అని అన్నారు. ఒక బాధ్యత కలిగిన ముఖ్యమంత్రి లడ్డులో జంతువులు కొవ్వు కలిసిందని చెప్పి హిందువుల మనోభావాలు దెబ్బతీశారని, ముఖ్యంగా గత మూడు రోజుల నుంచి శాంతి భద్రతల విషయంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని అన్నారు. గతంలో ఎప్పుడు జరగని ఆకృత్యాలు అంబటి రాంబాబు ఇంటిపై దాడి చేయడం జోగి రమేష్ ఇంటి పై దాడి చేయడం వంటి వాటితో శాంతి భద్రత పూర్తిగా విఫలమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సమస్యలను నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు. ట్రాఫిక్ సీఐ లోకనాథం

**- ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు**





**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలోని మార్కెట్ సెంటర్ లో ట్రాఫిక్ సమస్యలను నియంత్రించేందుకు ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ సంద ర్భంగా రోడ్డుపై అడ్డంగా నిలిపిన వాహనాలను తొలగిస్తూ, ట్రాఫిక్ సీఐ లోకనాథం స్వయంగా పర్యవేక్షణ చేశారు. రహదారులపై వాహనాలను అక్రమంగా నిలిపివేయడం వల్ల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని ఆయన తెలిపారు. రోడ్లమీదకు వ్యాపారస్తులు బండ్లు, స్టాళ్లు ఏర్పాటు చేసి ట్రాఫిక్‌కు అంత రాయం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల భద్రతతో పాటు సాఫీగా రాకపోకలు సాగేందుకు వ్యాపారస్తులు, వాహన దారులు పోలీసులకు సహకరించాలని ఆయన సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లం ఘించిన వారిపై జరిమానాలు విధించడమే కాకుండా అవసరమైతే కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై వేణు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొని రహదారులపై అవగాహన కల్పిస్తూ, ట్రాఫిక్ నియంత్రణ చర్యలను చేపట్టారు. పట్టణంలో శాశ్వతంగా ట్రాఫిక్ సమస్యలు పరిష్క రించేందుకు ఇలాంటి చర్యలు కొనసాగుతా యని పోలీసులు తెలిపారు.

# బడ్జెట్ లో ఐసిడీఎస్ నిర్వహణ నిధులు తగ్గింపు తగదు




**తెనాలి, మేజర్ న్యూస్ :** కేంద్ర బడ్జెట్ కు నిరసన అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) అనుబంధ సంఘం ఆధ్వర్యంలో తెనాలి సీడీపీవో కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ధర్నా ను ఉద్దేశించి సీఐటీయు గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు బాబుప్రసాద్ మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు నిర్వహణ కోసం కేటాయించిన నిధులు గతేడాది కంటే తక్కువ గా వున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అంగన్వాడీ కార్యకర్తలకు గత నాలుగేళ్లుగా వేతనాలు పెంపుదల లేదని అన్నారు. దేశానికి హ్యూమన్ రిసోర్స్ అందించే ఐసీడీఎస్ కు ప్రాధాన్యత ఇవ్వాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గుర్తుచేశారు. సుప్రీం తీర్పు కు అనుగుణంగా బడ్జెట్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఐసీడీఎస్ స్కీమ్ గురించి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని నిలదీయాలని డిమాండ్ చేశారు. పార్లమెంటులో కోత తీర్మానాలను పెట్టి అధికంగా నిధులు మంజూరు చేయించాలని కోరారుఅంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి ఏవిఎన్ కుమార్, సీఐటీయు తెనాలి డివిజన్ కార్యదర్శి హుస్సేన్మా వలి మాట్లాడారు.కార్యక్రమంలో విజయలక్ష్మి, పద్మావతి, యామిని, శ్రీ లక్ష్మి ప్రసన్న, రాణి, భవాని, మున్ని, కనక దుర్గ, చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతల సహకారం అభినందనీయం : ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

**- విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ**





**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలోని పెద్ద చెరువులో గల జవహర్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం మానవ సేవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, బ్యాగులు పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగిం ది. ఈ కార్యక్రమానికి బీసీ వెల్ఫేర్ శాసనసభ కమిటీ సభ్యులు, శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు స్వయంగా విద్యా సామ గ్రిని అందజే శారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరుస్తూ, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యాబోధన అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రతి విద్యార్థి మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలనే లక్ష్యంతో పలు సంక్షేమ కార్యక్ర మాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు ముందుకు రావడం ఎంతో అభినందనీయమని, జవహర్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో మానవ సేవ చారిటబుల్ ట్రస్ట్ చేపట్టిన ఈ కార్యక్రమం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని ఎమ్మెల్యే కొనియాడారు. విద్యార్థులు ఈ అవ కాశా న్ని సద్వినియోగం చేసుకుని చదువులో రాణించి తమ తల్లిదండ్రులు, గురువులు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో ట్రస్ట్ సభ్యులు, స్థానిక నాయకులు, ఉపా ధ్యాయు లు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రభు సేవలో డా. ప్రమీల సల్వరాజ్ జీవితం అంకితం






**పెదకాకాని మేజర్ న్యూస్ :** ప్రభు యేసుక్రీస్తు సేవలో తన జీవితాన్ని సంపూర్ణంగా అంకితం చేసి, ప్రార్థన, త్యాగం, ప్రేమతో వేలాది విశ్వాసులకు ఆశీర్వాద పాత్రగా నిలిచిన డా. జె. ప్రమీలా సెల్వరాజ్ జీవితం క్రైస్తవ లోకానికి ప్రేరణగా నిలుస్తోంది అని పలువురు వక్తలు వ్యక్తపరిచారు. మంగళవారం పెదకాకాని స్వస్తిశాలలో డాక్టర్ ప్రమీల సెల్వరాజ్ ప్రథమ జ్ఞాపకార్థ కూడిక జరిగింది. తన చిన్నతనం నుంచే ప్రభు సన్నిధిని కోరుతూ ప్రార్థనలలో ఎదిగిన ఆమె, బైబిలు మిషన్ స్థాపకులు ఫాదర్ ఎం. దేవదాస్ అయ్యగారి ఆత్మీయ ప్రభావంతో ప్రభు మార్గంలో స్థిరపడ్డారన్నారు. ఆమె ప్రారంభించిన ప్రతి రెండో శనివారం ఉపవాస ప్రార్థనలు అనేక మందికి స్వస్థత, విముక్తి, ఆత్మీయ పునరుద్ధరణను అందించాయని గుర్తు చేసుకున్నారు.దేశ, విదేశాల్లో అనేక క్రైస్తవ సభల్లో పాల్గొని ప్రభు ప్రేమను ప్రకటించిన ఆమె, బైబిల్ మిషన్ స్త్రీల సభల కన్వీనర్‌గా అనేక మందికి ఆత్మీయ మార్గదర్శిగా నిలిచారని తెలిపారు. ప్రభు సేవలో చూపిన విశ్వాసం, వినయం, క్రమశిక్షణ ఆమెను క్రైస్తవ సమాజంలో విశిష్ట వ్యక్తిత్వంగా నిలిపాయని అన్నారు. బైబిల్ మిషన్ చరిత్రలో ప్రమీలా సెల్వరాజ్ ప్రముఖ పాత్ర పోషించారని, భవిష్యత్ తరాలకు ఎంతో ఆదర్శనీయులుగా నిలిచారన్నారు. దేవుని పని మనం చేస్తే, మన పనులు దేవుడు చేస్తారని దృఢ సంకల్పంతో దేవుని పనికి ప్రాముఖ్యత ఇచ్చేవారని తెలిపారు. బైబిల్ మిషన్ అధ్యక్షులు, మహోత్సవాల కన్వీనర్ రెవరెండ్ .జె . శామ్యూల్ కిరణ్ , వైస్ ప్రెసిడెంట్ రెవరెండ్ పి. జాన్ దేవదాసు , సెక్రటరీ రెవరెండ్ కె. ప్రశాంత్ కుమార్ , జాయింట్ సెక్రటరీలు రెవరెండ్ డి. సుధాకర్ , రెవరెండ్ జె. ఆగమన రావు , రెవరెండ్ ఎం. రవి గవర్నింగ్ బాడీ సభ్యులు, కుటుంబ సభ్యులు కుమార్తె మేరీ అనిలా జోషి, జె. రీనా శామ్యూల్, లలిత మార్గరేట్, జెర్రిపోతుల సుందర్ రావు, ఆములమ్మ, కుటుంబ సభ్యులు తదితరులు డా. జె. ప్రమీలా సెల్వరాజ్ గురించి తమ అనుభవాలను పంచుకున్నారు. కార్యక్రమంలో గవర్నింగ్ బాడీ సభ్యులు, యాజకులు, విద్యార్థులు, భక్తులు పాల్గొన్నారు.

# ఐదేళ్ల అరాచకాన్ని మర్చిపోయారా?

**- మీరు చేస్తే అభిమానం ?**

**- మేము చేస్తే అరాచకమా?**

**- తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు క్రోసూరి పూర్ణచంద్రరావు**



**పెదకాకాని మేజర్ న్యూస్ :** ప్రజలు ఇచ్చిన ఐదేళ్ల అధికారాన్ని అడ్డుపెట్టుకొని వైసీపీ చేసిన అరాచకాలు మర్చిపోయి అధికారం కోల్పోయాక ఆ పార్టీ నాయకులకు ఇప్పుడు ప్రజాస్వామ్యం గుర్తుకొచ్చిందా? అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు క్రోసూరి పూర్ణచంద్రరావు ప్రశ్నించారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన అంబటి రాంబాబు అరెస్టుపై నానా యాగి చేస్తున్న వైసిపి గురించి ఆయన మాట్లాడుతూ దొంగే దొంగ దొంగ అని అరిచినట్లుగా వైసీపీ నేతల ప్రవర్తన అందరికీ ఎగుటు పుట్టిస్తుందన్నారు తప్పు చేసిన వారిని అరెస్ట్ చేస్తే అది కూడా తప్పు పట్టడం వైసిపి నైజానికే నిదర్శనమని అన్నారు 2019 నుండి 2024 వరకు అరాచకం సృష్టించి ప్రతిపక్ష పార్టీలను భయాందోళనకు గురిచేసి పాలన సాగించిన ఘనత వైసిపికే దక్కుతుందన్నారు ఎవరైనా ఆ రోజుల్లో ఎదురొడ్డి పోరాడితే వారిపై కక్ష సాధింపు మరి ఎక్కువగా ఉండేదని గుర్తు చేశారు 2019 నుండి 2024 వరకు వైసిపి చేసిన అరాచకాలు ఇన్ని అన్ని కావన్నారు ఎవరు ఏం మాట్లాడినా సరే వారి పైకి రౌడీ మూకలను పంపించి కొట్టించటం వారిపై తప్పుడు కేసులు బనయించ లేదా ? అని ప్రశ్నించారు అన్నింటికీ మించి ప్రతిపక్ష పార్టీ కార్యాలయాలపై దాడులు చేయించడం కూడా జగన్ మార్క్ రాజకీయంగా నిలిచిందన్నారు టిడిపి జాతీయ అధికార ప్రతినిధి పట్టాభిరామ్ వ్యాఖ్యలకు నిరసనగా ఏకంగా టిడిపి జాతీయ పార్టీ కార్యాలయం పైనే వైసిపి మూకలు దాడులు చేశాయన్నారు రాష్ట్రంలో అత్యంత భద్రత వలయంలో ఉండే వ్యక్తి చంద్రబాబు నాయుడు పై కూడా దాడులకు ప్రయత్నం చేయలేదా? అని ప్రశ్నించారు రైతులను పరామర్శించడానికి వెళ్లిన చంద్రబాబుపై చెప్పులు రాళ్లతో దాడులు చేయించ లేదా అన్నారు ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడు బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహిస్తుంటే ఆయనపై రాళ్లదాడి జరిగిందని ఆయన పై విసిరిన రాయి చంద్రబాబుకు కాక చంద్రబాబు చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ తలకు తగలడంతో చంద్రబాబుకు ప్రమాదం తప్పింది అన్నారు ఈ సంఘటనలపై అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తనను అభిమానించేవారు నిరసన తెలిపారని సమర్థించుకో లేదా ? అని అన్నారు తాను చేస్తే సంసారం వేరే వారు చేస్తే మరొకటి అని వైసిపి విధానం కొనసాగుతుందన్నారు చట్టం తన పని తాను చేసుకోబోతున్న కూడా వైసిపి నానాయాగి చేయటం ప్రజలు చూస్తున్నారని అన్నారు టిడిపి కార్యాలయం చంద్రబాబు ఇంటిపై దాడికి పాత్రధారి సూత్రధారి అయిన జోగి రమేష్ తమ నాయకుడు జగన్మోహన్ రెడ్డి కంటే కూడా రెండు ఆకులు ఎక్కువే తిన్నారని అప్పటి వైసీపీ ఎంపీ ప్రస్తుత అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు పై జోగి చేసిన వ్యాఖ్యలు ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్ ప్రజల చెవుల్లో మారు మోగుతున్నాయని అన్నారు అప్పట్లో జోగి మాటలు జగన్ సమర్థించడం కూడా చర్చంసనీయం అయిందని తెలియజేశారు ఓడిపోయిన తర్వాత కూడా జోగి రమేష్ తీరు మారలేదని ఇటీవల కాలంలో కూడా చంద్రబాబు లోకేష్ ల పట్ల తీవ్రవాఖ్యలు చేస్తున్నారని అన్నారు నిండు సభలో ఒక మాజీ ముఖ్యమంత్రి నీ ఆయన సతీమణిని కించపరిచే విధంగా వ్యాఖ్యలు వైసిపి నాయకులు అసెంబ్లీ సాక్షిగా చేయలేదా? అని ప్రశ్నించారు తాము చేసిన ఈ అరాచకాలు అన్ని వైసిపి బ్యాచ్ మర్చిపోయినట్లుగానే అనిపిస్తుంది అన్నారు వైసిపి అరాచకాలు ఎదిరించిన టిడిపి నాయకులు, కార్యకర్తలపై కేసులు బనాయించ లేదా ? అని పేర్కొన్నారు ఇప్పుడు జరిగేది కూడా దేవుడి స్క్రిప్టే అని వైసిపి ఎందుకు సరిపెట్టుకోవటం లేదని ఆయన ప్రశ్నించారు ఇప్పుడు తెగ నీతి వాక్యాలు చెబుతున్న అంబటి రాంబాబు కూడా అసెంబ్లీ సాక్షిగా ఘోరమైన భాషను ఉపయోగించిన వ్యక్తి అని సభ్య సమాజం తలదించుకునేలా కొన్ని ఆరోపణలు కూడా చేశారన్నారు ఏది మంచి ఏది చెడు అనే విచక్షణ లేకుండా చంద్రబాబు లోకేష్ ల పై నోరు పారేసుకున్న వాళ్లు నేడు నీతులు చెబుతున్నారని అన్నారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గురించి ప్రతిరోజు పేర్ని నాని చేస్తున్న వ్యాఖ్యలు ఎగుటు పుట్టిస్తున్నాయన్నారు నోరు పారేసుకునే వాళ్ల నోళ్లకు కళ్ళెం పడే రోజు వచ్చేసరికి ఇప్పుడు వారు భుజాలు తడుముకుంటున్నారని పేర్కొన్నారు.

# చిరువ్యాపారులకు మంత్రి నారా లోకేష్ చేయూత
# మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు



**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి నియోజకవర్గంలో చిరు వ్యాపారుల ఆర్థికాభివృద్ధికి మంత్రి నారా లోకేష్ ఎంతో కృషి చేస్తున్నారని మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్ అన్నారు. మంగళవారం మంత్రి నారా లోకేష్ సహకారంతో మంగళగిరి పట్టణంలోని పలువురికి బడ్డీకొట్టులు, టిఫిన్, తోపుడు బళ్ళు, ట్రై సైకిల్ ను స్థానిక నాయకులు అందజేశారు. మంగళగిరి పట్టణంలోని 3వ వార్డుకు చెందిన గెడ్డం అంజమ్మ, 29వ వార్డుకు చెందిన తోట దుర్గ, 25వ వార్డుకు చెందిన ఊట్ల కుమారి, 26వ వార్డుకు చెందిన షేక్ కరీమున్ లకు టిఫిన్ బళ్లు అందజేశారు. 28వ వార్డుకు చెందిన మునిగెటి లక్ష్మి, టిడ్కోకు చెందిన టంగుటూరు సరితకు బడ్డీ కొట్లు, 20వ వార్డుకు చెందిన పల్లారపు రమణకు తోపుడు బండి, 21వ వార్డుకు చెందిన మునగాల నాగమల్లేశ్వరరావుకు ట్రై సైకిల్ అందజేశారు. తమ కుటుంబ జీవనోపాధికి అవసరమైన బడ్డీకొట్టులు, టిఫిన్, తోపుడు బళు,, ఇస్త్రీ బళ్లు అందజేయాలని మంత్రి నారా లోకేష్‌ని కోరగా వెంటనే స్పందించిన ఆయన వెంటనే బళ్లు తయారు చేయించి నాయకుల చేతుల మీదుగా అందజేయించారు. ఈ సందర్భంగా పడవల మహేష్ మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఎల్లప్పుడూ చేయూత అందిస్తూనే ఉంటున్నారని పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ అందజేస్తున్న సంక్షేమ పథకాలు ఎందరో కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షురాలు వాసా పద్మ, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి అబ్దుల్ మజీద్, 3వ వార్డు అధ్యక్షులు యుద్ధం అప్పారావు, 25వ వార్డు అధ్యక్షులు బిట్రా కోటేశ్వరరావు, 28వ వార్డు అధ్యక్షులు తురకా వీరశేఖర్ బాబు, 26వ వార్డు అధ్యక్షులు గంజి లక్ష్మయ్య, బట్టు చిదానంద శాస్త్రీ, షేక్ ఖాదర్ వలీ,ఊట్ల దుర్గామల్లేశ్వరి, వాకా మాధవరావు, షేక్ సుభాని, పల్లెపు మల్యాద్రి, షేక్ నాగుల మీరా, కొక్కెరపాటి పూర్ణచంద్రరావు, పోతల సింహాచలం, తోట కరుణకుమార్, వనమా సురేష్, కోలా శ్రీనివాసరావు, కోపూరి రాంబాబు, షేక్ రజియా బేగం, ఊట్ల కనకమల్లికార్జునరావు, ఇండ్ల రజిని, బూదాటి శ్రీనివాసరావు, కొల్లి శ్రీనివాసరావు, పంది రామకృష్ణ, విజయశ్రీ, షేక్ నిలోఫర్, దండే శ్రీలక్ష్మి, కేసనం సాయి భావన, కట్టెపోగు ఉదయభాస్కర్ బిట్రా సూర్యచంద్రరావు, కాటాబత్తుల అంజయ్య, పంది దుర్గారావు, పాగోలు శంకర్రావు, షేక్ సమీరా, కాట్రు రవి కుమార్, నాని, షేక్ షౌకత్ షేక్ బుడే తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల పట్టాల రెగ్యులేషన్ కు కార్యాచరణ



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు పశ్చిమ మండల రెవెన్యూ కార్యాలయంలో మండల పరిధిలోని ఇళ్ల పట్టాల రెగ్యులేషన్ కార్యచరణకు ప్రత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు శ్రీకారం చుట్టారు. పశ్చిమ మండల తహసీల్దార్ సమక్షంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించినారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కల్లూరి శ్రీనివాసరావు, జనసేన పార్టీ నాయకులు నాగేశ్వరరావు, కూటమి నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సౌత్ జోన్ క్రాస్ కంట్రీ పోటీలకు వాగ్దేవి డిగ్రీ కాలేజీ విద్యార్థి ఎంపిక




**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అంతర్ కళాశాల క్రాస్ కంట్రీ పోటీలు బాపట్ల మండలం ఖాజీపాలెంలోని కె.వి.ఆర్ &ఎంకేఆర్ డిగ్రీ కళాశాల లో నిర్వహించడం జరిగింది. జనవరి 30, 31 తేదీల్లో జరిగిన ఈ పోటీలలో యూని వర్సిటీ జట్లకు ఎంపిక జరిగినది క్రాస్ కంట్రీ పోటీల్లో వ్యక్తిగత పోటీవిభాగం లో వివిధ కళాశాలల నుండి 32 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీలలో వాగ్దేవి డిగ్రీ కళాశాల విద్యార్థి కే. రాఘవేంద్ర అత్యధిక ప్రతిభ తో రెండవ స్థానాన్ని సాధించారు. ఫిబ్రవరి 15వ తేదీన జరిగే సౌత్ జోనల్ పోటీలకి ఎంపికయ్యాడు. సౌత్ జోన్ పోటీలు పంజాబ్ రాష్ట్రంలోని మహర్షి దయా నంద యూనివర్సిటీ నందు నిర్వహించబడును. ఈ పోటీలకు మా కళాశాల విద్యార్థి పాల్గొని యూనివ ర్సిటీకి మంచి పేరు తీసుకొస్తారని ఆశా భావాన్ని ప్రిన్సిపల్ కపిలవాయి రాజేంద్రప్రసాద్ తెలిపారు. మా కాలేజీలో విద్య, ఉద్యోగాలతో పాటు గేమ్స్ & స్పోర్ట్స్ లో కూడా అంతే శ్రద్ధ చూపించి విద్యార్థుల యొక్క అభివృద్ధికి పాటుపడతామని సెక్రటరీ & కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్య క్రమంలో పి ఈ టి డాక్టర్ రాజా మెర్సిన్ బాబు మరియు డైరెక్టర్స్ కాట్ల రామకోటేశ్వరావు, ఓగురి నాగేశ్వరరావు, మద్దుల కోటేశ్వరావు, సూదా సురేష్ బాబు, పాశం కృష్ణారావు, కృష్ణ కిషోర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబటి పై దాడిని ఖండించిన వైఎస్ఆర్సిపి రైతు విభాగ అధ్యక్షులు అన్నెం పున్నారెడ్డి



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటిపై దాడి ని పూర్తిగా ఖండిస్తున్నామని రాజకీయాల్లో కొంచమైనా విలువలు పాటించాలని పల్నాడు జిల్లా వైఎస్ఆర్సిపి రైతు విభాగం అధ్యక్షులు అన్నెం పున్నారెడ్డి అన్నారు. నరసరావుపేట లోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఒక మాజీ మంత్రి ఇంటిపై టిడిపి గుండాలు దాడి చేయటం ఇది హేమమైన చర్య అని ఆ టైంలో టెంపర్ లూజు అయ్యాను అని అంబటి చెప్పడం జరిగింది. అయినా సరే మీరు రెడ్ బుక్ రాజ్యాంగం నడుపుతున్నారన్నారు. చట్టానికి వ్యతిరేకంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బ్యానర్ వేయడం జరిగిందనీ రాజకీయాలలో ఇది ఏమాత్రం సమంజసం అయినా పద్ధతి కాదు అన్నారు.గతంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వర రావు ముఖ్యమంత్రి ని మీరు సైకో సైకో అని ఎన్నిసార్లు మాట్లాడారనీ అప్పుడు మా పార్టీ అధికారంలో ఉంది అయినా సరే మీ ఇండ్ల మీదకు వచ్చి ఎప్పుడైనా దాడి చేశామా. సిగ్గు శరం లేకుండా మీ హోదాకి తగ్గట్టు మీరు మాట్లాడండి అంతేకానీ రాజకీయాల్లో నోరు ఉందని అవాకులు చావాకులు పేరితే భవిష్య త్తులో మేము తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుంది. మాజీ మంత్రి అంబటి ఇంట్లో ఫర్నిచర్ మరియు అన్ని వస్తువులు ద్వాంసం చేయటం రాష్ట్రంలో జంగిల్ రాజ్యాంగం నడుస్తుంద న్నారు రాష్ట్రంలో పరాకాష్టకు చేరిన చంద్రబాబు దుర్మార్గపు పాలనా మాజీ మంత్రి అంబటి రాంబాబు మీద పక్క ప్లాన్ ప్రకారమే టీడీపీ గుండాలు హత్య యత్నం చేసారు. సాయంత్రం 5 గంటల నుండి అర్ధం రాత్రి వరకు దాటినా టీడీపీ గుండాలు,అల్లరి ముకలు దాడి చేస్తున్న సినిమా చూసినట్టు చూస్తున్న పోలీసులని ఇది పథకం ప్రకారమే దాడి చేసారు. ఎమ్మెల్యే గల్లా మాదవి భర్త రామచంద్ర రావు గుండాల తీసుకొని వచ్చి దగ్గర ఉండి దాడి చేయటం పద్ధతి కాదని హెచ్చరించారు.

# లాటరీ టికెట్లతో గుల్లవుతున్న ప్రజలు

- అధిక సంఖ్యలో నష్టపోతున్న కార్మికులు
- అక్రమంగా టికెట్లు విక్రయాలతో లక్షలు అర్జిస్తున్న వ్యాపారులు
- దీనికి అడ్డుకట్ట వేయలేరా.



**పొన్నూరు, మేజర్ న్యూస్ :** ప్రభుత్వము నిషేధించిన లాటరీ టికెట్ల వ్యవస్థ పొన్నూరులో వెళ్ళునుకుందనీ బాధితులు ఆరోపిస్తున్నారు. లాటరీ తగిలితే రాత్రికి రాత్రి లక్షాధికారులు అయిపోదామనే భ్రమలో పేదలు, కార్మికులు వీటిని ఎక్కువ సంఖ్యలో కొనుగోలు చేస్తున్నారు. దీన్ని ఆసరాగా చేసుకుని నిషేధిత లాటరీ నెంబర్లను అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు అక్రమ వ్యాపారస్తులు. ఈరోజు విక్రయించిన టికెట్ నెంబర్ ఆధారంగా రెండో రోజు దినపత్రికలో ఫలితాలు చూస్తారు. తమ నెంబర్ రాకపోయేసరికి కొనుగోలు దార్లు దిగాలుగా ఇంటికి వెళుతున్నారు. ఇలా లాటరీ బారినపడి వందల సంఖ్యలో కుటుంబాలు ఆర్థికంగా చిన్నాభిన్నమయ్యాయి. దశాబ్దాల తరబడి ఈ దందా నడుస్తున్నా , సంబంధిత శాఖల అధికారులు దీనిపై దృష్టి పెట్టాలి అని ప్రజలు కోరుతున్నారు. పట్టణంలో ఐలాండ్ సెంటర్, నేతాజీ నగర్, రైలు పేట గాంధీ బొమ్మ సెంటర్, తదితర ప్రాంతాల్లో ఈ అక్రమ లాటరీ దందా నడుస్తుంది అని విశ్వసనీయ సమాచారం. లాటరి నెంబర్లు కొనుగోలు చేసేవారు పేదవాళ్లు అవుతున్నారు. విక్రయించే వారు మాత్రం కోటీశ్వరులుగా మారుతున్నారు. ఎంతో లాభసాటిగా ఉన్న ఈ అక్రమ దందా ను నిలువరించకపోతే మరింత మంది పేదలు కష్టపడి సంపాదించిన సొమ్మును పోగొట్టుకుంటారని అంటున్నారు. దీనిపై ప్రత్యేక అధికారులు దృష్టి పెట్టి చర్యలు తీసుకోకపోతే పేద ప్రజలు నష్టపోతారని చెప్పారు.

## శ్రీ శ్రీ శ్రీ మహంకాళి అమ్మవారి నూతన ఆలయ నిర్మాణానికి 1,01116 రూల విరాళం



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట ఇస్సాపాలెం లోని ప్రముఖ ప్రసిద్ధిగాం చిన శ్రీ శ్రీ శ్రీ మహంకాళి అమ్మవారి నూతన ఆలయ నిర్మాణం నిమిత్తం ఇస్స పాలెం వాస్తవ్యులు కాసరగడ్డ వీరేంద్ర ధర్మపత్ని రమాదేవి కుమారులు మనోజ్ కుమార్, హనీష్ కుమార్ 1,01116/- రూల నగదుని ఆలయ కార్యనిర్వహణా ధికారిని నల్లబోతు మాధవి కి అందజేశారు. అనంతరం అమ్మవారిని దర్శించు కొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి నల్లబోతు మాధవి మాట్లాడుతూ ఆలయ పునః నిర్మాణానికి తమ వంతు సహకారం అందించి నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బండమూరి చంద్రశేఖర్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## ఖో-ఖో ఉమెన్ టోర్నమెంట్ కు ఎం ఇ సి విద్యార్థిని ఎంపిక





**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్:** స్థానిక నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో ఎమ్ బి ఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్న జి. రమ్య అఖిల సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఖో-ఖో ఉమెన్ టోర్నమెంట్ కు ఎంపిక అయినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు తెలిపారు. జనవరి 31వ తేదీన గుడ్లవల్లేరు నందుగల ఎస్ఆర్జి ఈ సి కళాశాల జేఎన్ టియు కె నిర్వహించిన ఖో-ఖో మెన్ అండ్ ఉమెన్ సెంట్రల్ జోన్ కమ్ సెలక్షన్ ట్రయిల్స్ లో నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాల నుంచి ఉత్తమ ప్రతిభ కనపరచడంతో పాటుగా, యూనివర్సిటీ జట్టుకు ఎంపిక అవ్వటం జరిగింది. ఏప్రిల్ నెల 2 నుండి 6 వరకు తిరుపతి నందు గల శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ నిర్వహించేటు వంటి సౌజోన్ ఇంటర్ యూనివర్సిటీ ఖో- ఖో ఉమెన్ టోర్నమెంట్ లో జేఎన్టీయూ కాకినాడ ఉమెన్ ఖో-ఖో జట్టుకు ప్రాతినిధ్యం వహించడం జరుగుతుంది. ఈ సందర్భాన్ని పురస్కరించు కొని రమ్య అఖిల ను కళాశాల చైర్మన్ ఎం.వి కోటేశ్వరరావు, వైస్ చైర్మన్ ఎం.ఎస్. చక్రవర్తి, సెక్రటరీ మిట్టపల్లి రమేష్ బాబు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు, ఎమ్ బి ఏ విభాగాధిపతి డాక్టర్ ఇ. అంకిరెడ్డి, ఏ ఓ ఐ. శ్రీధర్ మరియు వ్యాయామ ఉపాధ్యాయులు యల్. కృష్ణారెడ్డి, యన్. ఆంజనేయులు మరియు పి. విజయ్ కుమారులు రమ్య అఖిలను సన్మానించి అభినందించారు.

# కాపులకు మీరేం చేశారు..?

**- తిరుమల లడ్డు కల్తీ అంశంపై వైసిపి నేతల వైఖరిని హేయం**
**- మీడియా సమావేశంలో వైసీపీని ప్రశ్నించిన జనసేన నాయకులు**



**మాచర్ల మేజర్ న్యూస్ :** పవిత్ర శ్రీవారి తిరుమల లడ్డు తయారీలో కల్తీ జరిగిందని సిట్ విచారణలో వెల్లడి అయినప్పటికీ, వైఎస్ఆర్సిపి నేతలు ఇంకా బుకాయిస్తూ శ్రీవారి భక్తుల మనోభావాలతో చెలగాటమాడుతున్నారని జనసేన పార్టీ నేతలు తీవ్రంగా మండిపడ్డారు. ఈ అంశం రాష్ట్ర ప్రజలందరికీ తెలిసేలా ప్రజలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల వద్దకు వెళ్లి మాజీ మంత్రి అంబటి రాంబాబు అనుచిత వ్యాఖ్యలు చేయడం ద్వారా కులాలు, ప్రాంతాలు, మతాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టేలా వ్యవహరించారని ఆరోపించారు. ఇటువంటి వ్యాఖ్యలు రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఉన్నాయని, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమేనని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంబటి రాంబాబు ముఖ్యమంత్రి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం వారి నియంతృత్వ పోకడలకు నిదర్శనమని విమర్శించారు. అలాగే, నేడు వైఎస్ఆర్సిపి నాయకులు 'కాపు నేత అరెస్ట్' అంటూ కాపులపై ప్రేమ ఉన్నట్లుగా నటించడం హేయమని అన్నారు. గతంలో జగన్ ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్న అంబటి రాంబాబు సహా ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు కాపుల అభ్యుదయానికి ఒక్క పని అయినా చేశారా అని జనసేన నేతలు సూటిగా ప్రశ్నించారు. వైఎస్ఆర్సిపి నేతలు ఇలాంటి నియంతృత్వ వైఖరి మానుకోకపోతే ప్రజలు వారికి గట్టి బుద్ధి చెబుతారని, 11 సీట్ల నుంచి ఒక సీటుకే పరిమితం చేసే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి పులి హరి, దుర్గి మండల జనసేన పార్టీ అధ్యక్షులు తోటకూర శ్రీనివాసరావు, మాచర్ల మండల జనసేన పార్టీ అధ్యక్షులు గుండెబోయిన సాంబశివరావు, మాచర్ల పట్టణ నాయకులు మదీన్, లాల కృష్ణ గౌడ్, వినోద్, శ్రీహరి యాదవ్, ఫరూక్, నజూర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. జనసేన పార్టీ తరఫున ఈ అంశంపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు నిజాలు తెలియజేసే ఉద్యమం కొనసాగుతుందని నేతలు స్పష్టం చేశారు.



### అమర్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రులు సత్యకుమార్, మనోహర్

**తెనాలి, మేజర్ న్యూస్:** ఇటీవల మృతి చెందిన పెరుగు అమర్ కుటుంబాన్ని మంత్రులు సత్యకుమార్ యాదవ్, నాదెండ్ల మనోహరాలు పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్ డెడ్ తో అమర్ మరణించగా వారింకుటుంబ సభ్యులు అవయవ దానం చేశారు. ఆరుగురికి అవయవదానం చేసి పునర్జన్మ అందించారు. అమర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర మంత్రులు సత్య కుమార్ యాదవ్, నాదెండ్ల మనోహర్ లు వారికి భరోసా కల్పించారు. ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

## సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్‌పై సానిటరీ సెక్రటరీలకు శిక్షణ



**తెనాలి, మేజర్ న్యూస్ :** స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో సాహస్, వాష్ ఇన్స్టిట్యూట్ ఏజెన్సీల సహకారంతో కెపాసిటీ బిల్డింగ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, యూజ్డ్ వాటర్ మేనేజ్మెంట్ అంశంపై మంగళవారం శానిటరీ సెక్రటరీలకు శిక్షణా తరగతు లు ఏర్పాటు చేశారు. సుల్తానాబాద్ లోని స్వర్ణ ఇన్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన శిక్షణ కార్యక్రమాన్ని పురపాలక సంఘ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మొవ్వ యేసు బాబు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రిసోర్స్ పర్సన్స్ బి వి రావు, స్మిత, కెపాసిటీ బిల్డింగ్ ప్రాజెక్టు మేనేజ్మెంట్ యూనిట్ కోఆర్డినేటర్ పి విజయసారథి తదితరులు పాల్గొని సానిటరీ సెక్రటరీలకు సాలిడ్ వేస్ట్ లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పై శిక్షణ ఇచ్చారు. చెత్త రహిత ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న సాలిడ్ వేస్ట్ లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ల వల్ల ఎదురవుతున్న సమస్యలు పరిష్కార మార్గాలను వారు సూచించారు. పురపాలక సంఘాలు స్వచ్ఛ సర్వేక్షన్ లో మంచి ర్యాంకులు సాధించాలంటే తయారు చేసుకోవలసిన ప్రణాళికలు, పాటించవలసిన అంశాలను సమూలంగా వివరించారు. ఘన వ్యర్థాలు వినియోగించిన నీటి నిర్వహణపై సరైన అవగాహన ప్రజలకు కల్పించాలని, నా చెత్త నా బాధ్యత అనే అంశాన్ని ప్రజల్లో తీసుకువెళ్లాలని వారు తెలిపారు. తడి చెత్త పొడి చెత్త ఇంటి హానికర చెత్త ఎలక్ట్రానిక్ చెత్త ను వేరు చేసే విధానాన్ని ప్రజలకు వివరించాలని అన్నారు. చెత్తను తగ్గించేందుకు ఎవరింట్లో వారు కంపోస్టు డబ్బాలు ఏర్పాటు చేసుకొని ఎరువు తయారు చేసే విధంగా ప్రజలను ప్రోత్సహించాలని వారు సూచించారు. ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు వాడకాన్ని నిషేధించి వాటి స్థానంలో బట్ట సంచులు, జ్యూట్ సంచులు వాడే విధంగా, ప్లాస్టిక్ కప్పులు గ్లాసులు ట్రేల స్థానంలో అరటి ఆకులు విస్తరాకులు చెరుకు పిప్పి ద్వారా తయారుచేసిన వస్తువులు వాడే విధంగా ప్రజలను ప్రోత్సహించాలని వారు తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములను చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో సానిటరీ సెక్రటరీలు ,స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.



### చిన్న మక్కెన,లింగంగుంట్ల గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

పెదకూరపాడు మేజర్ న్యూస్: చిన్నమక్కెన,లింగంగుంట్ల గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. మొక్కజొన్న పంటను వ్యవసాయ అధికారి కిష్టయ్య పరిశీలించారు.నీటి తడుల పై రైతులకు సూచనలు ఇచ్చారు. రబీలో వేసిన మొక్కజొన్న శనగ,పెసర,మినుము, కూరగాయలు తదితర పంటలన్నీ కూడా ఈపంట నమోదు చేయించుకోవాలని కోరారు. గ్రామ రైతు సేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించి పంట నమోదు చేసుకోవాలన్నారు. స్వయంగా పంట నమోదు వివరాలు తెలుసుకొనుటకు ఫార్మర్ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు.రైతు సంక్షేమ పథకాలకు అవసరమయ్యే రైతు విశిష్ట సంఖ్య కొరకు ఇప్పటికీ పెండింగ్ ఉన్నటువంటి రైతు సోదరులు గ్రామ రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించి నమోదు చేసుకోవాల్సిందిగా తెలియజేయడమైనది. ప్రస్తుతం భూమిలో ఉన్న భూ సారం తెలుసుకొనుటకు జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ పథకం క్రింద కేటాయించిన 461 మట్టినామునాల సేకరణ కొరకు పంట పొలాలలో మట్టి నమూనాలు సేకరించు పద్ధతిని వ్యవసాయ అధికారి ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి ప్రయోగాత్మకముగా చూపించడం అయినది. భూసార పరీక్షల నిమిత్తం ఆయా గ్రామాలలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మట్టి నమూనాల సేకరించు కార్యక్రమానికి రైతులు సహకరించవలసిందిగా వ్యవసాయ అధికారి డి కృష్ణయ్య తెలియజేయడమైనది ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్ర సిబ్బంది గుమ్మడాల గోపి, ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

# స్థాయి మరిచి మాట్లాడితే సహించేది లేదు

**- తెదేపా నాయకులకు వైసిపి హెచ్చరిక**

**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** తిరుమల లడ్డు వ్యవహారం లో కూటమి ప్రభుత్వం చేస్తున్న విష ప్రచారాన్ని ప్రజలంతా గమనిస్తున్నారని, సరైన సమయంలో ఈ విష ప్రచారానికి ప్రజలే జవాబిస్తారని వైసీపీ నాయకులు కూటమి నాయకులను హెచ్చరించారు.తిరుమల లడ్డు పేరు తో కూటమి నాయకులు మాట్లాడిన మాటలకు వైసిపి నాయకులు కౌంటర్ ఇచ్చారు.ఈ మేరకు పల్నాడు జిల్లా దాచేపల్లి మండల,పట్టణ కమిటీల వైసిపి కాపు నాయకులు మంగళవారం దాచేపల్లి వైసీపీ కార్యాలయంలో లో విలేకరుల సమావేశం నిర్వహించారు.సిబిఐ సిట్ ఇచ్చిన నివేదిక లో ఎలాంటి జంతు కొవ్వులు కల్తీ జరగలేదని చెప్పటం తో జీర్ణించుకోలేని కూటమి నాయకులు రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతిపక్ష పార్టీకి చెందిన నాయకుల ఫ్లెక్సీలు వేసి దుష్ట సాంప్రదాయానికి దిగారని, అలాంటి చర్యలు తప్పు అని చెప్పిన మా పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి, కాపు నాయకులు అంబటి రాంబాబు ఇంటి పై దాడులకు తెగబడి,తగులబెట్టడం కూటమి దౌర్జన్య కాండ కు నిదర్శనమన్నారు.ఈ అంశం పై స్థానిక కూటమి నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించి కొంత మంది నాయకులు స్థాయికి మించి మాట్లాడారని ,మా నాయకుడు మహేష్ రెడ్డి పై ఒక నాయకుడు స్థాయికి మించి మాట్లాడారని, ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదని



విలేకరుల సమావేశంలో వైసిపి నాయకులు

ఈసందర్భంగా వైసీపీ నాయకులు హెచ్చరించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 19 నెలల నుండి వైసిపి నాయకులపై దాడులు చేయటం, అక్రమ కేసులు పెట్టడం పనిగా పెట్టుకున్నారని,కాలం ఎప్పుడూ ఒకే విధంగా ఉండదని హెచ్చరించారు.అధికారం శాశ్వతం కాదని గుర్తుంచుకోవాలన్నారు.ప్రజలు మీకు అధికారం ఇచ్చింది అభివృద్ధి చేయటానికని, అభివృద్ధి వైపు దృష్టి సారించి ప్రజలకు మంచి చేయాలని, లేదంటే ప్రజలు సరైన రీతిలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు.విలేకరుల సమావేశం లో వైసిపి సీనియర్ నాయకులు కొప్పుల సాంబయ్య, కోట కృష్ణ,మునగా శ్రీనివాసరావు, మండల యూత్ కన్వీనర్ జక్కా అశోక్ కుమార్, కర్పూరపు వెంకట కోటయ్య, వేముల శ్రీహరి,జంగిలి నరసింహారావు, పసుపులేటి నరసింహారావు,మేడతి నరసింహారావు,గూడూరి వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఆహార పోషణ భద్రత క్షేత్రాల పథకం పై అవగాహన కార్యక్రమం



**దుగ్గిరాల ,మేజర్ న్యూస్:** రైతులకు అధిక దిగుబడి సమగ్ర పంటల యాజమాన్య పద్ధతుల పై జాతీయ ఆహార పోషణ భద్రత పథకంలో భాగంగా ప్రదర్శన క్షేత్రాల నిర్వహణపై అవగాహన కార్యక్రమం ను నిర్వహించారు .దుగ్గిరాల మార్కెట్ యార్డ్ లో తెనాలి సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు రాగాల విజయబాబు అధ్యక్షతన లామ్ వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన వ్యవసాయ శాస్త్రవేత్తలు శ్రీలతవాణి దయానా స్వాతి పాల్గొని మాట్లాడుతూ రైతులకు అధిక దిగుబడి సమగ్ర పంటల యాజమాన్య పద్ధతులు గురించి తెలియజేశారు. వ్యవసాయమును లాబ సాటిగా మార్చేందుకు తీసుకోవలసిన పద్ధతులపై వివరించారు . రైతులకు అవసరమైన ముడి జింకు నుపంపిణీ చేశారు రైతులకు దిగుబడి కోసం పురుగుమందులు పోషకాలను అందజేశారు ఓలా. ఉబర్ తరహాలో ప్రభుత్వం త్వరలో వ్యవసాయం డ్రోన్లు సేవలు ఆన్లైన్లో బుక్ చేసుకుని రైతులు వినియోగించుకునేలా తీసుకువస్తున్న కార్యక్రమానికి సంబంధించి పోస్టర్లను ఆవిష్కరించారు. ఏ డి ఏ విజయ్ బాబు మాట్లాడుతూ భూసార పరిరక్షణ గురించి భూసార పరీక్ష కార్డులు ఆధారంగా ఎరువులు సమగ్ర యాజమాన్యం చేపడుతూ భూమి ఆరోగ్యాన్ని కాపాడాలని తెలియజేశారు సూక్ష్మధాతుల లోపాలు ఉన్న పొలాలకు జింక్ ఎరువులు కంపోస్ట్ ఎరువులు అందజేశారు .కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉన్నం ఝాన్సీరాణి ఎంపీపీ షేక్ జబీన్ దుగ్గిరాల టిడిపి అధ్యక్షురాలు కేసం నేని శ్రీ అనిత పెదపాలెం గ్రామ సర్పంచ్ పాటిబండ్ల కృష్ణ ప్రసాద్ మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్ మాజీ జడ్పిటిసి యే ళ్ళ జయలక్ష్మి డిప్యూటీ ఎంపీడీవో కేజే నెహ్రూ విస్తరణ అధికారులు ప్రజ్ఞాన్ బాబు ఆదిలక్ష్మి వ్యవసాయ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

